2. మూర్ఛల్లు నాత్మకు
బలం బొసంగుము
భవత్కృబుపన్
నాకై చావొందిన
నిన్నెల్లకాలము
ఆసక్తి శుద్ధితోఁ
బ్రేమింప నీ.

3. నే హాని నొందిన
నన్ జింత క్రమ్మినఁ
గాపాడుము
పోఁగొట్టు చీఁకటి
కన్నీళ్లఁ దుద్వుము
దొలంగ నీకునన్
నీ సన్నిధి.

4. నా యాయు వంతమై
మృత్యూగ్ర బాధలు
నన్నొందుచో
సంశయ భీతులు
తొలగఁ బ్రేమతో
నా దేవ, యాత్మకు
మోక్షం బిమ్ము.

– రే పామర్
అను : సి.ఎఫ్. కూడర్

# నమ్మిక - నెమ్మది

## 393 క్రీస్తును ఆశ్రయించుట

రా – శహన తా–కరుజంపె

నీ చరణములే నమ్మితి నమ్మితి – నీ పాదములే పట్టితిఁ బట్టితిఁ బట్టితి ॥నీ చరణములే॥

1. దిక్కిఁక నీవే – చక్కఁగ రావే = మిక్కిలి మ్రొక్కుదు మ్రొక్కుదు మ్రొక్కుదు ॥నీ చరణములే॥

2. ఐహిక సుఖము – నరసితి నిత్యము = ఆహాహా ద్రోహిని ద్రోహిని ద్రోహిని ॥నీ చరణములే॥

3. న్యాయము గాని – నా క్రియ లన్ని = రోయుచుఁ ద్రోయకు త్రోయకు త్రోయకు ॥నీ చరణములే॥

4. భావము మార్చి – నావెతఁ దీర్చి = దేవర ప్రోవవే ప్రోవవే ప్రోవవే ॥నీ చరణములే॥

5. చంచల బుద్ధి – వంచన యెద్ది = ఉంచక త్రుంచవే త్రుంచవే త్రుంచవే ॥నీ చరణములే॥



6. చుట్టుకొని యున్న– శోధన లున్నఁ = పట్టు విడఁ గొట్టవే కొట్టవే కొట్టవే ॥నీ చరణములే॥

7. నాచు పిశాచి – నరుకుట గాచి = కాచుకో దాఁచవే దాఁచవే దాఁచవే ॥నీ చరణములే॥

8. యేసుని తోడ – నెవ్వరు సాటి = దోసముఁ బాపును బాపును బాపును ॥నీ చరణములే॥

## 394 క్రీస్తు ఎన్నటికి విడనాడు వాఁడు కాఁడు

రా – సావేరి తా–ఆది

ఎందు కే చింతించెదవు నా – డెందమా నీ కందమా = యిందాఁక రక్షించినవాఁ – డిఁకను నిన్ను విడువఁబోడు ॥ఎందుకే॥

1. తొల్లి నీ వొనరించినట్టి – దోషమెంతో యరిసి చూడు – చెల్లచెదరై పఱచు తరిని – చెయ్యి పట్టినాఁడు – అల్లుకొనిన నీ దుర్గుణము – లణఁగఁ ద్రొక్కి వేసినాఁడు – తల్లడిల్లజేయు నీ శ–త్రువులఁ దరిమి ప్రోచినాఁడు = నల్లగా దన్నా డా నేఁడు – వద్దు సందేహంబులు వీడు ॥ఎందుకే॥

2. తల యెత్తరాని చోటఁ – గళ లిచ్చి నిలిపినాఁడు–పలుమారు నీ యక్కఱలు – తెలిసి యందిచ్చినాఁడు – బలహీన మపుడు నీకు ని – ర్భయ మియ్య వచ్చెడు వాఁడు – పలు విధంబు లగు బాధలఁ – బారఁ దోలివేసినాఁడు = నెల విప్పుడు లేదన్నాఁడా – నీతో నిఁక సరి యన్నాఁడా ॥ఎందుకే॥

3. ఒక్క నీ తల వెంట్రుక యైన – నూడిపడ దని చెప్పెడు వాఁడు – దిక్కు నీకిక నేనే యని తన – దివ్య వాక్కులఁ దెలిపెడు వాఁడు – చిక్కు లను బెట్టెడు పగవారి – చేత నినుఁ జిక్కింపని వాఁడు – ఇక్కట్టు మెట్టుల దాఁటించుట – కిదిగో యని చెయి యిచ్చెడు వాఁడు = హక్కు లేదన్నాఁడ నేఁడు – అతఁడు నిను వెలి వేయబో డు ॥ఎందుకే॥

4. యేసు తన రక్తముతో నిన్ను – నెంచి ముందే కొనుచున్నాఁడు – దోసములు వెడలించు [1]విమలా – త్ముండు నీ సాక్షిగ నున్నాఁడు – ఆశతో నీవు గొలిచెడు

[1]పరిశుద్ధాత్మ